# ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ బాబు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా కర్లపూడి నవీన్ బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రాత్రి నవీన్ బాబు నియా మకానికి సంబంధించిన జీవో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చెయ్యడంతో ఈ మేరకు అయన తన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబుకు పలువురు శు భాకాంక్షలు తెలిపారు.





కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 12, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## బడుగు బలహీనవర్గాలపై

# చిన్న చూపు

- ప్రతి పార్లమెంట్ నుండి 3సీట్లు కేటాయించాలి
- గత కాంగ్రెస్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు
- కుల గణన పై మోడీ నోరు మెదపడం లేదు
- కాంగ్రెస్ అధికారంలో రాగానే కుల గణన చేపడతాం
- రాహుల్ బిసి గర్జన సభను విజయవంతం చేయండి
- ఉమ్మడి జిల్లా బిసి ఐక్య వేదికలో వీహెచ్..



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలను చిన్న చూపు చుస్తున్నాయని మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంతరావు మండి పడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా బిసి ఐక్య వేదిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు వి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ముందుగా పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షోపన్యాసం చేశారు. అనంతరం వి హనుమంతరావు మాట్లాడుతూ... దేశంలో రాష్ట్రంలో అత్యధిక ఓట్లు బడుగు బలహీనర్గాల వారివే అని ఆ ఓట్లతో గెలిచి వారి సంక్షేమానికి ఏ మాత్రం కృషి చేయడం లేదని అన్నారు. దేశంలో మొట్ట మొదటి సారి భూ సంస్కరణలు అమలు చేసి ధనికుల భూములు బడుగు బలహీనవర్గాలకు పంపిణీ చేసిన ఘనత ఇందిరా గాంధీదే అని అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో ఆ భూము లను ఆక్రమించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.రాహుల్ గాంధీ జోడో యాత్రలో అన్ని వర్గాల వారిని కలిసి వారికి మిగతా 2లో..



# ఉచిత కరెంటు అందించిన చరిత్ర కాంగ్రెస్‌దే..

- ఉచిత కరెంటు ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీకి పేటెంట్
- ప్రజలను తప్పుదోవ పట్టించడం బిఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య
- బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని నమ్మొద్దు
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఉచిత కరెంటు గురించి ఎవరు ఆలోచన చేయని రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటును రైతులకు ఇచ్చిన విషయం దేశ మిగతా 2లో..

## ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం: పువ్వాడ

- సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది
- మంగళవారం నాటికి వరకు మొత్తం 352 మందికి లైసెన్స్
- ఎల్ఎల్ఆర్ పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



3లో



## తండాల్లో వైభవంగా (దాటుడు) సీత్లా పండుగ

- భవానీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న గిరిజన మహిళలు ఆనవాయితీని కొనసాగిస్తున్న గిరిజనులు
- జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన సందడి

2లో

# ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం: పువ్వాడ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి డ్రైవింగ్ రూల్స్ తెలిసి ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడీఓస్ కాలనీ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఐదవ రోజు కొనసాగుతున్న ఉచిత లైసెన్సు కార్యాలయంలో భాగంగా పాల్గొన్నారు. నిన్న ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్(ఎల్ ఎల్ ఆర్) ధృవ పత్రలను మంగళవారం పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పత్రలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవలే కాలంలో నగరం బాగా అభివృద్ధి చెందిన దృశ్య రోడ్లు వెడల్పు పెరిగిన దరిమిలా వాహనాలు పెరిగిపోయాయని, దానికి తోడు వాహనాల వేగం కూడా పెరిగిందన్నారు. దీంతో వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయని అనేక మంది లైసెన్స్ లేకుండానే వాహనాలు నడుపుతున్నట్లు తన దృష్టికి అనేక మార్లు వచ్చాయని పేర్కొన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో 10వేల మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేందుకు నిర్ణయించుకున్నామని, పువ్వాడ ఫౌండేషన్ ద్వారా సొంతంగా దాదాపు రూ.50 లక్షలు భరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

వాహనాలు విపరీతంగా పెరిగాయని, వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య కూడా నాలుగు ఇంతలు పెరిగిందన్నారు. రవాణా శాఖ గణాంకాల ప్రకారం 2014లో తెలంగాణలో 70 లక్షల వాహనాలు ఉండగా నేడు ఆ సంఖ్య 1.52కోట్లకు చేరిందన్నరు. ఇందులో 1.11కోట్ల ద్విచక్ర వాహనాలే ఉన్నాయిని ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం లేకపోలేదన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు లైసెన్స్ పొందాలని, లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణంగా పోలీసులు అపే జాడ్యం పోవాలన్నరు. వారికి పని లేకుండా చేయాలన్నారు. మంగళవారం 93 మందికి ఎల్ ఎల్ ఆర్ అందజేశామని, నేటి వరకు మొత్తం 352 మంది ఎల్ ఎల్ ఆర్ లైసెన్స్ పొందారన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టీఓ కిషన్ రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంవీఐ వరప్రసాద్, గుండాల కృష్ణ, మేకల సుగుణ రావు, తన్నీరు శోబారాణి, భాస్కర్ తదితరులు ఉన్నారు.





## యువత, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతా

- **స్వశక్తితో ముందుకు సాగేలా ప్రయత్నం చేస్తా..**
- **ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ కుమ్మరకుంట్ల శ్రీనివాసరావు**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఈ దేశ భవిష్యత్తు విద్యార్థులు యువత మీద ఆధారపడి ఉన్నందున వారిని ఉన్నతులు గా తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తానని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ కుమ్మరకుంట్ల శ్రీనివాసరావు అన్నారు 30 రోజులు ఆన్లైన్ క్లాసులు రెండు రోజులు ఆఫ్ లైన్స్ క్లాసులు ఖమ్మం శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది ఈ ట్రైనింగ్ లో వివిధ అంశాలపై శిక్షణ పొంది ఉత్తమ ట్రైనర్ గా ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫికెట్ పొందడం ఆనందంగా ఉందని తెలియ చేస్తూ.. నేర్చుకున్న విద్యను పదిమందికీ నేర్పించటానికి తాను సిద్ధం అని, ఎవరికైనా ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు అవసరం ఐతే తాను ముందు ఉంటానని కుమ్మరకుంట్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావటానికి అవసరమైనటువంటి మెలకువలను అందించడం మరియు యువతను సన్మార్గంలో పెట్టడం కోసం, వారి భవిష్యత్తు చేడు వైపు కాకుండా సన్మార్గంలో ఉండటానికి తగిన కృషి చేస్తూ అవసరమైన వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను నిర్వహించి వారిని చైతన్య పరచడం ధ్యేయంగా పెట్టుకుంటానన్నారు. గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గత అనేక సంవత్సరాల నుంచి ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ ఉండాలనే నినాదంతో విజ్ఞాన దానం మహాదానమని నమ్మే వేలాదిమంది శిక్షకులను తయారుచేసి అనేక రంగాల్లో పనిచేస్తున్నటువంటి వారికి ఆయా రంగాల్లో రాణించటం కోసం మెలుకువలు నేర్పించడం కోసం ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ఎంతోమందికి విజ్ఞాన దానాన్ని అందిస్తున్నటువంటి గంప నాగేశ్వరరావుకి మరియు వారి టీమ్ అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఖమ్మం లో నిర్వహించినటువంటి 93 మరియు108వ బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కు ఆకుల వెంకటేశ్వర్లు మరియు మారోజు రమేష్ గారు కోఆర్డినేటర్స్ గా వ్యవహరించారని తెలిపారు. మరియు మెంటర్స్ గా పి యాదగిరి, ఎండి ఆశా బేగం, ఎండి నవాబ్ పాషా తెలిపారు.

# యూసీసీ బిల్లుపై రాజీలేని పోరాటం

- **యూసీసీ బిల్లును వెనక్కి తీసుకోవాలి**
- **బిల్లును పార్లమెంటులో అడ్డుకుంటాం**
- **కేసీఆర్ నాయకత్వంలో ఢిల్లీలో ఉద్యమిస్తాం**
- **కేంద్రం కుట్రలను ఎండగడతాం**
- **ప్రజల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు**
- **బీఆర్ఎస్ ప్రజల పక్షమే**
- **బీజేపీ నుంచి దేశాన్ని కాపాడుకుంటాం**
- **రాష్ట్రంలో, ఖమ్మంలో మతతత్వ పార్టీలకు స్థానమే లేదు**
- **బీఆర్ఎస్ లోక్ సభా పక్ష లీడర్, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ**



ఖమ్మం బ్యూరో, జూలై 11, కెరటం న్యూస్

కేంద్రం చెబుతున్న ఉమ్మడి పౌర స్మృతి దేశభ్యున్నతికి గొడ్డలి పెట్టు అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఈ చట్టం తూట్లు పొడుస్తుందని ధ్వజమెత్తారు. ఈ చట్టం వల్ల దేశంలో పౌరుల స్వేచ్ఛకు తీవ్ర స్థాయిలో భంగం కలుగుతుందని అన్నారు. దేశ ప్రజల మధ్య చిచ్చు పెట్టే పౌర స్మృతి బిల్లును పార్లమెంటులో అడ్డుకుని తీరుతామని నామ స్పష్టం చేశారు. బిల్లును ఉపసంహరించేంత వరకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదేశాల తో ప్రత్యేక కార్యాచరణ తో బిల్లును పార్లమెంటులో అడ్డుకుంటామన్నారు. ఉభయ సభలను స్తంభింప జేస్తామని చెప్పారు. దేశ అభివృద్ధి ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల్ని విస్మరించి, విద్వేష రాజకీయాలు చేస్తుందని అన్నారు. భారతీయులు ఐక్యతను చీల్చే ఎటువంటి చర్యలనైనా భావసారూప్యత ఉన్న పార్టీలతో కలిసి వ్యతిరేకిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో బీజేపీ కుట్రలను తిప్పికొడ తామని నామ చెప్పారు. విభిన్న జాతులు, కులాలు, మతాలు, ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలను హరించే ఉమ్మడి పౌర స్మృతి బిల్లును చట్టం కానివ్వమని స్పష్టం చేశారు. యూసీసీ పై పార్లమెంట్ సాక్షిగా బీఆర్ఎస్ తన గళాన్ని విప్పుతుంద న్నారు. తక్షణమే ఉమ్మడి పౌర స్మృతి బిల్లును వెనక్కి తీసుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ బిల్లు వల్ల దేశ ప్రజలు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా దేశ అభివృద్ధి ని , ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని మోదీ ప్రభుత్వం తరతరాల సంస్కృతి సాంప్రదాయాలకు , లౌకికతత్వానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రజలను రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపు కోవాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తీరుతామని నామ అన్నారు. దేశ ప్రజలందరి తరపున బీఆర్ఎస్ గురుతర ఉద్యమాన్ని కొనసాగిస్తుందని నామ చెప్పారు. దేశంలో అపరిష్కృత సమస్యలెన్నో ఉన్నా పట్టించుకోకుండా కేంద్రం యూసీసీ పై మొండిగా వాదిస్తుందని అన్నారు. బీజేపీ నుంచి దేశాన్ని కాపాడు కుంటామని ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎప్పుడూ సెక్యులర్ భావాలను, సర్వ మతాలు, కులాలను గౌరవిస్తుంద న్నారు.రాష్ట్రంలో, ఖమ్మం లో మతతత్వ పార్టీలకు స్థానమే లేదని నామ నాగేశ్వరరావు చెప్పారు.

## ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు

# పళని ఆలయం సందర్శన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తమిళనాడులో పర్యటిస్తున్న పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర-విజయలక్ష్మీ దంపతులు తమిళనాడులోని పళని సుబ్రమణ్య స్వామి (దండయుతస్వామి) ఆల యాన్ని సందర్శించారు. స్టడీ టూర్ లో పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం తమి ళనాడులో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సంఘంలో సభ్యునిగా ఉన్న ఎంపీ రవిచంద్ర చైర్మన్ రమేష్ విధూరి య, ఇతర సభ్యులతో కలిసి మంగళవారం సుబ్రమణ్యస్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన వీరికి ఆలయ పూజారులు, అధికారులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు, వేదపండితులు ఆశీర్వచనాలు పలికి శాలువాతో సత్కరించారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పుణ్య దంపతుల వెంట కుమారుడు వద్దిరాజు ప్రీతమ్ ఉన్నారు.

- **సుబ్రమణ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతులు**





# పోడు పట్టాలివ్వాలి

## పోడు పట్టాలపై ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం రాజ్యాంగ విరుద్ధం

**కారేపల్లి, కెరటం న్యూస్**

సాగుచేసుకుంటున్న రైతులందరికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఐటీడీఏ సంబంధిత అధికారులకు వినతి పత్రం ఆందచేసినరు . వినతి పత్రం అందజేసిన వారిలో పోలంపల్లి మాజీ సర్పంచ్ భద్రునయక్, గ్రామ పెద్దలు సూరపాక స్వామి, మలోత్ భా వ్ సింగ్, బానోతు సురేష్, మూడు నరేష్, దేవా, నాగులు, సుజాత వెంకటలక్ష్మి అనంతమ్మ సరోజ రాధా, మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి, పేరుపల్లి, బాజు మల్లయ్య గూడెం, చీమలపాడు, రేలపాయలపల్లి గ్రామ పంచాయితిలో పోడు భూమిని కలిగి ఉన్న రైతులందరికి నూతన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయలని కోరుతూ రైతులందరితో కలిసి ఐటీడీఏ సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. వారితో పాటు వివిద గ్రామాల రైతులు తదితరులు పాల్గోన్నారు.



## నేడు ఉమ్మడి జిల్లాలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం, పాల్వంచ పట్టణాల్లో ని పలు గ్రామాలను సందర్శిస్తారన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయలని దయాకర్ రెడ్డి కోరారు.

## 'పిల్లలను కాడతేర్చిన తండ్రిని కఠినంగా శిక్షించాలి'



**వనం నాగయ్య, కెరటం న్యూస్:** మధిర మండలం లోని రాయపట్నం గ్రామంలో ఒక కసాయి తండ్రి కడుపున పుట్టిన ముక్కుపచ్చలారని పసిపిల్లలను అతి కిరతకంగా హతమార్చిన సంఘటన మధిర ప్రాంత ప్రజలను తీవ్రంగా కలచివేసిందని బెజవాడ రవి అన్నారు. జంతువులు కూడా సిగ్గుపడేలా సభ్య సమాజం తలదించుకునేలా ఉన్న ఈ చిన్నారుల హత్యలను మనిషన్నవాడు ప్రతిఒక్కరు ఖండించాలని కోరినారు. నేర ప్రవృర్తి కలిగిన ఇటువంటి సైకోలను సమాజంలో తిరగనిస్తే ఇటువంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరిగే అవకాశం ఉందని, పోలీసు అధికారులు ఇటువంటి మనస్తత్వం ఉన్న వారి పట్ల కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో సిపిఎం సానుభూతిపరుడు మృతి

## నివాళులర్పించిన తమ్మినేని, పోతినేని..





**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

మండలంలోని ఆరేంపుల గ్రామం వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిపిఎం సానుభూతిపరుడు భట్టి రాజేష్ (30)మృతి చెందాడు. స్థానికులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన భట్టి రాజేష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కార్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే సుబ్లేడ్ గ్రామం నుంచి ఖమ్మం వస్తుండగా ఆరేంపుల వద్దకు రాగానే ఖమ్మం వైపు నుంచి వరంగల్ వైపు వెళుతున్న కారు అతివేగంగా వచ్చి రాజేష్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి, మరో టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రాజేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. రాజేష్ మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజేష్ మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సందర్శించి నివాళు లర్పించారు. మృతునికి భార్య, 9 నెలల కుమారుడు ఉన్నారు. రాజేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, వై. విక్రమ్, జిల్లా నాయకులు మాదినేని రమేష్, షేక్ బషీరుద్దీన్, జబ్బార్, మీరా, కొమ్ము శ్రీను, నంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదు

## సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం



చింతకాని, కెరటం న్యూస్

రాబోయో ఎన్నికల్లో మతోన్మాద బీజేపీకి ఓటమి తప్పదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం చింతకాని సిపిఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో పొన్నం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని విస్మరించిందని విమర్శించారు. దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తూ విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుందని, ఆ ప్రయత్నాలను ప్రజలంతా తిప్పి కొట్టాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ తుంగలో తొక్కారని విమర్శించారు. మోడీ ప్రధాన మంత్రిగా ఉన్న ఈ 10 ఏండ్ల కాలంలో ఈ 10 సంవత్సరాల కాలంలో రెండు కోట్ల ఉద్యోగాలు కూడా ఇచ్చిన పాపాన పోలేవన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిలువునా అమ్మేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అంబానీ, ఆధాని లాంటి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్ట బెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ రకాల వస్తువుల పై ధరలు పెంచి పేదలపై అనేక భారాలు మోపుతుందని చెప్పారు.కార్పొరేట్ సంస్థల అప్పులు కోట్ల రూపాయల ఋణ మాఫీ చేసిన మోడీ రైతు ఋణ మాఫీ పై కనీస స్పందన లేదన్నారు. తమ ప్ర భుత్వం అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం నియోజకవర్గానికి 3వేల ఇండ్లు ఇస్తామని ప్రకటించిందని, అవి ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకం క్రింద నిర్మించే ఇండ్ల కు ప్ర భుత్వం ఇస్తామన్న మూడు లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి కాదని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు,మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు, దేశ బోయిన ఉపేందర్, తోటకూరి వెంకటనర్సయ్య ,ఆలస్యం రవి,రాచబంటి రాము,గడ్డం రమణ, కాటబత్తిన వీరబాబు ,బల్లి వీరయ్య,పంగా గోపయ్య తదితరులున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టగొట్టే చర్యలు వీడాలి

- సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం




చింతకాని, కెరటం న్యూస్

మధ్యాహ్న భోజన కార్మికులను పొట్ట కొట్టే చర్యలను విడనాడాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ అధ్వర్యంలో చింతకాని లో జరుగుతున్న సమ్మెకు సిపిఐ(ఎం) చింతకాని మండల కమిటీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. 2022 మార్చిలో అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుండి ఎరియర్స్ తో సహా చెల్లించాలని. కొత్త మెనూకి బడ్జెట్ పెంచాడంతో పాటు పెండింగ్ బిల్లులు తక్షణం విడుదల చేయాలన్నారు. స్కూల్లో హెడ్మాస్టర్లు మధ్యాహ్న భోజన నిర్వాహకులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఈ వేధింపులను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు, పెండింగ్ బిల్లులు చెల్లించిన అనంతరమే, గుడ్లు, నూతన మెనూ అమలు చేస్తామని అంతవరకు చేసేది లేదని, బలవంతం చేస్తే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో రూ.3,000/-లు పెంచుతున్నట్లు ప్రకటించారు. కానీ నేటికీ 18 నెలలు అయినప్పటికీ ఇప్పటికీ వేతనాల జీఓ అమలు కావడం లేదు. జీఓఎంఎస్ నెం.8 విడుదల చేసినప్పటికీ ఆ జీఓలో నిర్థిష్టంగా ఎప్పటి నుండి జీఓ అమలు చేస్తారో స్పష్టత లేదు. కార్మికులు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినప్పటి నుండి నేటి వరకు ఎరియర్స్తో సహా చెల్లించాలి. పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణం ఇవ్వాలి, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి, కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. మధ్యాహ్న భోజన నిర్వహణకు పెరుగుతున్న ధరలకనుగుణంగా బడ్జెట్ కేటాయింపులే తక్కువ. అవి కూడా నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. దీంతో కార్మికులు అప్పులు చేసి వంట చేయడంతో అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు,మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు, దేశ బోయిన ఉపేందర్, తోటకూరి వెంకటనర్సయ్య, ఆలస్యం రవి,రాచబంటి రాము,గడ్డం రమణ, కాటబత్తిన వీరబాబు బల్లి వీరయ్య,పంగా గోపయ్య తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం రూరల్ డివిజన్ , టౌన్ డివిజన్ల , వద్ద తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం డివిజన కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి , వినతి పత్రాన్ని డిఇ లకు ఇవ్వడం జరిగింది . ఈనెల జీతం ఇంకా ఇవ్వకపోవడం వల్ల కార్మికులు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా ఇంటి అద్దెలు, పాల బిల్లులు, స్కూల్ ఫీజులు, కాలేజీ ఫీజులు, ఈ ఎం ఐలు చెల్లించక పోవడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నాయకులు పేర్కొన్నారు . కావున యాజమాన్యం ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కంపెనీ కార్యదర్శి ఎం .ప్రసాద్ , జిల్లా కార్యదర్శి .కామినేని నాగేశ్వరరావు , కంపెనీ ఉపాధ్యక్షులు .సి. హెచ్ .ముకుంద రెడ్డి , డివిజన్ అధ్యక్షులు. లాలయ్య , డివిజన్ కార్యదర్శి . సీతయ్య , నాయకులు గోపిరెడ్డి , కమలాకర్ , కృష్ణమూర్తి , కూసుమంచి సబ్ డివిజన్ అధ్యక్షులు రామయ్య , బిల్లు కలెక్టరుల నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు . కావున వెంటనే యాజమాన్యం ప్రభుత్వము జోక్యంచేసుకొని జీతాలు జాప్యం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .



# రైతు రుణమాఫీ, ధరణి సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానాలు రైతులకు వ్యతిరేకం గా ఉన్నాయి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అన్నారు, మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఏక కాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ వెంటనే చేయాలని, ధరణి సమస్యలు పరిష్కారం చేయాలని, సాధాబైనం దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి, అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీ లో మిస్ అయిన రైతులకు పరిహారం అందించాలి అని డిమాండ్ చేస్తూ ఖమ్మం అర్బన్ తాహిస్దిలార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాల అవుతున్న రైతు రుణమాఫీ చేయలేదని రెండు విడతలుగా, ఇరవై ఐదు వేల, ముఫై ఐదు వేల రూపాయలు రుణం ఉన్న రైతులకు మాత్రమే నేటివరకు మాఫీ అయింది అని మిగితా రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూసి సకాలంలో బ్యాంకు లకు తిరిగి రుణాలు చెల్లించకపోవడంతో అధిక వడ్డీ భారం రైతులపై పడుతుంది అన్నారు, ధరణి పోర్టల్ రద్దు చేయడం కాకుండా సాగు భూములు కల్గి ఉన్న రైతులు అందరికీ ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అని , నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం సేకరించిన సాధాబైనం దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు మార్చి ఏప్రిల్ నెలల్లో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ లో మిస్ అయిన రైతులకు పరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానాలు రైతులకు వ్యతిరేకం గా ఉన్నాయి అని పంటల బీమా పథకం సమగ్ర విత్తన విధానం లేకపోవడం వల్ల రైతులు లక్షల కోట్ల రూపాయల వ్యవసాయ సీజన్లో నష్టపోతున్నారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు అనుకూల పంటల బీమా, విత్తన విధానం రూపొందించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యస్.కె.మీరా, రైతు సంఘం అర్బన్ మండల నాయకులు వీరయ్య, కూచిపూడి గోపయ్య, షేక్ జానీ,చావ వెంకటేశ్వర రావు, బత్తిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహుదూర్ జయంతి

- శతాబ్దాలు నిలిచే చారిత్రిక మహనీయుడు నవాజ్ జంగ్ బహుదూర్
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

వైరా, కెరటం న్యూస్

తెలంగాణ ప్రాంతంలో వంద సంవత్సరాల క్రితం సాగు నీటి ప్రాజెక్టులు రూప కల్పన చేసి కరువు కాటకాలు నుంచి ప్రజలను కాపాడిన గొప్ప ఇంజినీర్ మీర్ అలీ నవాజ్ జంగ్ బహుదూర్ అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు, మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహుదూర్ జయంతి ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నవాజ్ జంగ్ బహుదూర్ చిత్రపటానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రం పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా కేవలం 36 లక్షల రూపాయలు వెచ్చించి 20 వేల ఎకరాల కు సాగు నీరు అందించిన గొప్ప చరిత్ర నవాజ్ బహుదూర్ స్వొంతం అన్నారు సాగు నీటి ప్రాజెక్టులు చెరువులు కుంటలు కబ్జాలకు గురి కాకుండా రక్షించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, మల్లెంపాటి ప్రసాద్, గంటా ప్రసాద్ పాల్గొన్నారు.

